103512

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No N 45 | హైదరాబాదు—దక్కన్ | REGISTERED No M 2186

సంపుటము ౧ } ప్రభవ సంవత్సర ఆషాఢ బ॥ ౬ బుధవారము. (౨౦ జులై ౧౯౨౭) { సంచిక ౨౨

మొగలు ప్రభుత్వము

(జి. ఆర్. బాపుగారు)

(౩)

రెండవ వ్యాసమునందు కేంద్ర ప్రభుత్వమును గూర్చి నిరూపించియుంటిని. ఇప్పుడు రాష్ట్రీయ ప్రభుత్వమును గూర్చి తెలిసికొనుటకు ప్రయత్నింతము.

మొగలు సామ్రాజ్యము కొన్ని భాగములుగ విభాగింపబడి యుండెను. ప్రతి భాగమును సూబా (ప్రాంతము) అనుచుండిరి. దీనిని పాలించు ప్రధానాధికారి సుబేదారు అనబడుచుండెను. ఈతనికి సహాయము చేయుటకు దివాన్, బక్షి, కాజి, సదరు, బయుతత్ మొదలగు అధికారులుండిరి. వీరందరు ఆ ప్రాంతము యొక్క ముఖ్యపట్టణమునుండి ప్రభుత్వ కార్యములు నెరవేర్చుచుండిరి. రాజా మొదలుకొని చిన్న యుద్యోగివరకు గ్రామములందు నివసించుట హేయముగను, ఒక విధమగు శిక్షగను తలచువారు. వేటకొరకు మాత్రము పల్లెటూళ్లకు వచ్చువారు. అయినను ఈ గ్రామముల వారివలననే ప్రభుత్వ యంత్రము నడచుచుండెనని మనము మరువరాదు. ప్రధానోద్యోగులకును, గ్రామములకును ప్రతినిధులుగా నియోజింపబడిన 'ఫౌజ్దారు'లవలనను వసూలు చేయు చిన్న యుద్యోగులవలనను, జమీందారులు అప్పుడప్పుడు సుబేదారును దర్శించుటచేతను, సుబేదారు ప్రత్యక్షముగ వారితో సంబంధము కలిగియుండెను. అయినను గ్రామముల పరిపాలనము పంచాయతీ సభల ద్వారా జరుగుచుండెను. పైవిధమున పెద్దలు స్వక సమయములో [illegible] అధికారులు గ్రామపరిపాలనములో జోక్యము కలిగించుకొనుచుండిరి. ఆం [illegible]

సుబేదారుకు 'నాజిం' అని కూడ నామాంతర ముండెను. తన ప్రాంతమునందు శాంతి సంరక్షణమును, ప్రజలకెట్టి ఇబ్బంది కలుగకుండ భూమి శిస్తు వసూలు చేయుటయును, చక్రవర్తి ఆజ్ఞల నెరవేర్చుటయును ఇతని విధులై యుండెను. ఇంతియకాక సామంత రాజుల నుండి కప్పములు వసూలు చేయుట కూడ సుబేదారు విధియై యుండెను.

ప్రాంతము యొక్క దివానును ప్రధాన మంత్రి నియమించుచుండెను. ఇతడు సుబేదారు చేయు కార్యములు రహస్యముగ కనిపెట్టుచు మంత్రికి తెలుపవలసియుండెను. ఈ యిద్దరధికారులకు పరస్పర ద్వేషముండుచుండెను. దివాను ప్రధాన మంత్రి ఆజ్ఞానుసారము నడువవలసియుండెను. ఈతని అధీనమున 'అమీను'లును, 'కానుంగో'లును, ఉండిరి. వీరు రైతుల వద్దనుండి భూమి శిస్తు వసూలు చేయుచుండిరి.

శాంతి రక్షణమునందు సుబేదారుకు సహాయము చేయు వారిలో ముఖ్యుడు 'ఫౌజ్దార్' అయియుండెను. ఈ అధికారి ప్రతి యుపమండలము (Sub-division) నకు నియమింపబడుచుండెను. ఇతడు ధైర్య సాహసము కలవాడుగ నుండవలసియుండెను. ఈతని క్రింద 'థానాదారు'లను వారుండిరి. థానాదారు రాజధానికి పంపబడు నివేదికలందు జరిగిన విషయము లన్నియు వ్రాయబడి యున్నవా లేదాయని పరిశీలించవలసియుండెను. అల్లరులు చేయువారిని, దోపిడిగాండ్రను శిక్షించుటయు, లూటీలు జరుగకుండ కాపాడుటయు, శాంతిగుల ఆరెస్టు చేయుటయు, మొదలగు కార్యములు ఈతని విధులయి యుండెను.

శాంతి సంరక్షణ, దుష్టశిక్షణయందును, కొత్వాలు కూడ పాల్గొనుచుండెను. ఇతడు ముఖ్యముగ పట్టణశాంతి కాపాడుచు వచ్చెను. రాత్రి పహరా నుంచుటయు, సౌకర్యముల తనిఖీ చేయుటయు, జరిమానాలు విధించి వసూలు చేయుటయు, బజారుల నిర్ణ రిపోర్టు తెలిసికొనుటయు, భవనములు, గృహముల పట్టిక యుంచుటయు, జనసంఖ్యను లెక్కించుటయు, బజారు ధరల నిర్ణయము మత్తుపదార్థముల విక్రయ నిషేధమును, రహస్య పేటములందుచి అధికారుల చర్యలు తెలిసికొనుటయు, హత్యలు యుత్సవములు జరిగినప్పుడు పన్నులు వసూలు చేయుటయు, ఇతని విధులయి యుండెను.

కేంద్ర ప్రభుత్వమునకు రిపోర్టరుల ద్వారా రాష్ట్రీయ వార్తలు తెలియుచుండెను. ఈ రిపోర్టరులు నాలుగు విధములుగ నుండిరి. ౧. వాకియానవీసు (౨) సవానెనిగార్ (౩) ఖుఫియానవీసు (౪) హార్కార.

వాకియానవీసు, సవానెనిగారు, ఇద్దరిలో నాల భేదముతేదు. వాకియానవీసు అన్ని వృత్తాంతములు వ్రాసి పంపువాడు. కాని సవానెనిగారు ముఖ్య అధికారుల గూర్చియే తెలుపువాడు. ప్రతి సైన్యము నందును, పట్టణమునందును వాకియానవీసు లుండిరి. సవానెనిగారులు కొన్ని ప్రత్యేక స్థలములందును, అవసరమునుబట్టి నియోజింపబడు చుండిరి. వాకియానవీసులు అనేకులు ప్రముఖుల విషయములు తెలుసుకున్నంగున సవానెనిగారులు రహస్యముగనుండి వ్రాయుటకు నియమింపబడిరి. వీరు ప్రతివారము రిపోర్టు పంపవలసి యుండెను. సవానెనిగారు నెలనెలయు వారి [illegible] పంపవలసి యుండెను. కొన్ని ప్రదేశములందు బక్షి, వాకియానవీసు ఒకడే యుండువాడు.

ఖుఫియానవీసు యొకరికి తెలియకుండ రిపోర్టు వ్రాసి పంపువాడు. హార్కారులు రాష్ట్రములలో జరుగుచున్న విశేషముల గూర్చి సుబేదారుకు తెలుపుచుండెడివారు. వీరు ప్రతికోట నియమింపబడి యుండిరి.

ఈ నివేదికలన్నియు 'డాక్ చౌకీ' దారోగా (టపా అధికారి)కి పంపబడుచుండెను. అతడు ప్రధానమంత్రికి పంపుచుండెను. కొన్ని సమయముల

యందు సుబేదారులు ఈ రిపోర్టరులను తనను గూర్చి వ్రాసినందులకు కొట్టుచుండెడివారు. అట్టివానిని ప్రభుత్వ మెట్లు శిక్షించుచుండెను.

పన్నుల పద్ధతి

ప్రభుత్వ యంత్రోద్యోగుల గూర్చి రాజ పన్నుల ప్రజలనుండి వసూలు చేయుటని మహమ్మద్ గ్రంథముల యందును, అరబీ, ఫార్సీ గ్రంథములయందును గలవు. సాధ్యమగు సమ్రుద్ధ భోగజలమును త్రోసి పలువ టీయని నిషిద్ధముగ మార్గ నొసగబడ్డ రాజు ప్రజలనుండి పన్ను గైకొని మరల వారి మేలుకొరకే వచ్చింపవలయునని చెప్పబడి యున్నది. ఈ సూత్రము ననుసరించి పన్నులు వసూలు చేయబడినను, రైతుల అభివృద్ధికి మరల వెచ్చింపబడుచుండెను. మొగలు ప్రభువులు రైతులనుండి భూమిశిస్తు క్రమముగ వసూలు జేసి కొనుచున్నను, విదేశీయుల దండయాత్రలు, అల్లరులు మొదలగునవి, కన్ను వారి యొక్క కార్యముల గూర్చి శ్రద్ధ తీసికొనకుండిరి. నాపికులు [illegible] గ్రామాధికారులచే చూడబడుచుండెను.

ఇంతియగాక పన్నులిచ్చుటను రైతుల కో[illegible] ఉండెను. [illegible] తలహాముల [illegible] చూడుడు [illegible] [illegible] పన్ను [illegible] పన్ను [illegible]

[illegible]

రైతులు [illegible] [illegible] పన్ను [illegible]

[illegible] ప్రజల కష్టములు తీర్చి [illegible]

[illegible]

పిదప అధికారులు తమ అధీనమునయున్న వారినుండియు వారు తమక్రింది యుద్యోగుల నుండియు, ఈరీతి తుదకు రైతులనుండియు, ఈ నజరానా వసూలు చేయబడుచుండెను. లంచములొసంగి న్యాయాన్యాయములను జేయుట సాధారణమని తలంపబడుచుండెను ఇది రహస్యముగ జరుగుచుండెను. ఉద్యోగులు, వెహదీకు అని ప్రజల నుండి వారు వ్రాసిన కాగితములను కైకొనుచుండిరి.

భూమిశిస్తు వసూలుజేయు జిల్లాధికారికి క్రోరి అని నామాంతర ముండెను. ఇతడు రెండు లక్షలన్నర భూమిశిస్తు వసూలు చేయించుటచే ఈ నామ మీయబడెను. ఈ పేరు అక్బరు చక్రవర్తి నొసంగి యుండెను. ఇతని క్రింద అమీనులు (పన్ను వసూలు చేయువారు)ను, పోతేదారు పన్ను లెక్కించువారును, ఉండిరి. క్రోరి ప్రజల పీడించక, సకాలమునకు, భూమిశిస్తు వసూలు చేయవలయునని చక్రవర్తి ఆజ్ఞ యుండెను.

అమీను భూమ్యాదాయ పట్టీను ననుసరించి శిస్తు వసూలు చేయవలసి యుండెను. [illegible] [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

౬. ప్రభుత్వ కమిషను, తక [illegible] ఇనాము, సంభ్రమ [illegible] గునవి

౭. జంగలపు [illegible] పన్ను:— [illegible] సమయములందు [illegible]

ఈరీతి పన్నులభారము క్రొవంగజేబు చక్రవర్తి తగ్గించెను.

విశేషములు

దేశశత్రువులు

బారిస్టరులే దేశమునకు ప్రజల శత్రువులని వి. వి. శ్రేణారు మదివిని ఏలయన హిందూదేశ వస్త్రములు ధరించుటకు పోయమని వీరు తలంచెదరట

రెండుసంవత్సరముల బాలిక

ప్రాన్సుదేశమునందలి యొక గ్రామమున నాలుగుభాషలు వచ్చిన బాలిక గలదట

చేపలు

సముద్రమునుండి ఆహారార్థము ౫౦ కోట్ల వెలగల చేపలు పట్టబడునట.

పార్లమెంటు మరమ్మత్తు

కామన్సుసభ, ప్రభువులసభ మరమ్మతుచేయుటకు ౧౦ లక్షల పౌండ్లు (పౌండుకు సుమారు ౧౪ రూపాయిలు కల్దారు) వెచ్చింపబడును మరమ్మతు ముగియుటకు ౧౫ సంవత్సరములు పట్టునని తెలియుచున్నది.

స్త్రీలబ్యాంకు

షాంఘాయి పట్టణమున స్త్రీలబ్యాంకుగలదు ఇది స్త్రీల మూలధనముచే స్థాపింప బడినది ఇందుండు ఉద్యోగులందఱు స్త్రీలే

౩౫ వేల ఇండ్లు

ఆస్ట్రియా ప్రభుత్వమువారు వియన్నాయందు ౩౫ వేల ఇండ్లు కట్టి కార్మికులకొరకు ఏర్పరచుచున్నారు. ఇంటికి మరమ్మతు కవసరమగు ఆద్దెవారినుండి గైకొనబడును

నాణెములు పరీక్షించు యంత్రములు

అమెరికా పండారకంపెనివారు మంచినాణెములు, చెడ్డనాణెములు పరీక్షించు యంత్రముకనిపెట్టియున్నారు.

ధ్వనిలేని తుపాకి

బర్లిన్ నగరమున నొకడు వాయువు బలమున గుండుపోవునట్టి తుపాకి కనిపెట్టినాడు ఒక మైలు దూరముననున్న వస్తువును గురి కొట్టవచ్చునట

చేప దంతములు

పార్కు అను నొక విధమగు చేపకు ౨౪ వేల దంతములుండునట

వైరుబ్రిగేడు

లండను వైరుబ్రిగేడువద్ద ౧౭ యంత్రములు గలవట.

రైలుసౌకర్యములు

యూరోపు ఖండమునందలి రైలు బండ్లలో ప్రయాణికులకు రాత్రికి పరుండుటకై పరుపు లివ్వబడునట దీనికై వారు వేరే టికెటు కొనవలసియుండును

తారల సంఖ్య

ఆకాశమునందు నక్షత్రములు నూరు వేల అర్బుదములున్నవని ఒక శాస్త్రజ్ఞుడు కనిపెట్టియున్నాడు ఇతడు ఆకాశమును కొన్ని భాగములుగా భాగించుకొని టెలస్కోపు ద్వారా ఫోటోతీసి లెక్కించినాడట

రక్తము బరువు

మనుష్యుని బరువు తెలిసికొని దానిని ౨౦తో భాగించిన తేలునది ఆతని యొక్క రక్తము బరువు. ఈ లెక్క స్త్రీలకు వర్తింపదు.

రైలుమార్గము

౧౮౫౩ లో హిందూస్థానములో మొదట మైలు రైలుబాట నిర్మింపబడెను ౧౯౨౪ లో సిద్ధముగ ౩౮౦౦౦ మైళ్ళబాటకు తయారుచేయబడెను. అనగా ౭౦ సంవత్సరములలో వేయంతలు వృద్ధియయ్యెను

తపాలబిళ్ళలు

లండనులో ఒకచిన్న (ఒకఅణా స్టాంపు టిక్కెట్టు) గొప్ప స్టాంపు అయియుండెను ప్రపంచములో నన్నిటికన్న వెలగల టిక్కెట్టు ఒక నూరుడాలర్ల వెలగలది (౩ వందల రూపాయిలది)

మార్కు విలువ

ప్రస్తుతము జర్మనిలో మార్కు అను నాణెము మారకము ౧ నవరసుకు ౪౪ కోట్లప్రకారము నున్నది.

ఓరుగల్లు ప్రయాణము


(ఒకరు)

నైజాములో ప్రపంచయాత్ర గావించుచున్నవారి విషయములను పత్రికా ముఖముగ చదువ హైదరాబాదు ఆంధ్ర స్వచ్ఛంద సేవాదళపు సభ్యులలో కొందరికి సైకిళ్లపై ప్రయాణము గావింప వలయునని కోరిక జనించెను. ఈ మొహర్రం సెలవులయందు ప్రయాణము గావించుటకు నిశ్చయింప బడెను. కొన్ని చిక్కులు ఏర్పడుటచే సెలవుల ఆరంభమాట తోడనే ప్రయాణము గావింప జాలకుండిరి. గత శుక్రవారము మధ్యాహ్నము రెండు గంటలకు ప్రయాణము నిశ్చయింప బడినను కొందరు రానున్నవారు రాకుండుటచే సాయంకాలము సుమారైదు గంటలకు వి. యమ్. శర్మ బి. ఏ. మా: రామచంద్రరావు, బి. ఏ. నందగిరి వెంకటరావు, కె. ఎం. సత్యనారాయణ నాయుడు గారు ప్రయాణమైరి. సంతోష దాయకములగు పాటలతో ఘటుకేసరము సమీపమున కేగువరకు గాలివాన ఆరంభమయ్యెను. వర్షముచే పవిత్రము గావింపబడుచు ఘటుకేసరము స్టేషను జేరి కొంత అలసట దీర్చుకొని, ఫలహారము గావించి తిరిగి బైలుదేరి. అలసట దీర్చుకొనుటకై అచ్చటచ్చట ఆగుచు, బీబీ నగరునందు టీ పానముల సేవించుకొని, రాత్రి ఎనమిదిన్నర గంటలకు భువనగిరి యందలి శ్రీ భట్టర్ రామానుజాచారిగారి భవనము చేరి. శ్రీ ఆచారిగారికి ఒక ఉత్తరము, ఒక టెలిగ్రాము ముందుగా పంపబడినను వీరు చేరువరకు ఇంకను అందలేదు. అచ్చటి గ్రంథాలయ కార్యదర్శులగు శ్రీ అయ్యదేవర రామరావుగారి కడకేగి కొంత బాహ్యసంగమున్న సేవాభటుల ఆగమనమే వారికి తెలియదనియు, ఉత్తరము రాలేదనియు చెప్పిరి. కొంత సంభాషణపై శ్రీరావుగారు రామచంద్రరావుగారి బంధువులలో నొకరని తెలియుటచే సేవాభటులకు భోజన మొసంగెద మనిరి. గ్రంథాలయమున్న గదిని సేవాభటులకు బసగా నొసంగిరి. గ్రంథాలయపు విషయము తెలిసికొనగా, గ్రంథాలయము హీనస్థితి యందున్నదనియు, చందాదారుల చందా వసూలు చేయబడనందున ,,గ్రంథాలయమింక పోలేదా'' యని ప్రశ్నించిరనియు, సభ్యులయందు ఐకమత్యము లేదనియు తెలిసెను. రాత్రి భోజనానంతరము సవ్వడించి తెల్లవారి సుమారారు గంటలకు ప్రయాణము సాగించిరి.

దారి మధ్యమున్న భువనగిరి జిల్లా న్యాయాధిపతులు ముఖ్య తీసికొని సుమారేడున్నర గంటలకు రాయగిరి యందలి హనుమంతరావుగారిని దర్శించిరి. అచ్చట నుండి పుచ్చుకొని బైలుదేరి పదునొకండు గంటలకు జనగామ యందలి డాక్టర్ నరసింహారావుగారి దవాఖానా చేరిరి. ఇదియొక నిర్మాణమువలన మన్ననపై యుండిన శ్రీ రావుగారు వీరి రాకను తెలిసికొని దవాఖానాకు విచ్చేసిరి. గ్రంథాలయ సభ్యులయందు కలహము పుట్టినదనియు, గ్రంథాలయము హీనస్థితి యందున్నదనియు, అందుచే సభ గావించుటకు వీలు లేదనియు, ఇచ్చటి కొంత ఆహార పదార్థముల కొరకు గిరి డాక్టర్ గారు భోజన సౌకర్యము గావింప జాలకుండినందున శ్రీ నారాయణ రావు గారివద్ద భోజనము ఏర్పాట్లు గావింప బడెను.

భోజనానంతరము సైకిలును రిపేరు చేయించుకొని సాయంకాలము నాలుగు గంటలకు బైలుదేరిరి. ప్రభుత్వము వారిచే శ్రద్ధ గైకొన బడక అవసరమగు చోటుల యందు వంతెనలు లేక హీనస్థితి యందున్న నామ మాత్రమునకై యున్న రోడ్డు వర్షముచే బురదగా నుండినందున ప్రయాణికులు సులభముగా బోలేకపోయిరి. అందుచే ఆరోజు ఓరుగల్లు చేరవలసిన వారు ఘనపురము స్టేషను మాత్రము చేరగలిగిరి. దారి మధ్యన మనోహరముగా నుండిన ఒక సీనరీ ఫోటో తీయబడెను. వెంటయుండిన కొంత ఆహారమును భుజించి నిద్రించి తెల్లవారి ఐదు గంటలకు బైలుదేరి ఏడు గంటలకు ఖాజీపేట చేరి కాఫీ త్రాగి బైలుదేరిరి. ఎనిమిదిన్నర గంటలకు హనుమకొండ యందలి వేంకట రామ నరసయ్యగారి ఇల్లు చేరిరి. శ్రీ రామకోటీశ్వరరావుగారు లేకుండినందున నరసయ్యగారి ఇంటనే బస ఏర్పాటు చేయబడెను. వేయి స్తంభముల దేవాలయమును గావించిరి అత్యుత్తమము లగు కొన్ని ప్రదర్శనముల ఫోటో తీయబడెను. భోజనానంతరము శ్రీ పర్చా రంగరావుగారిని దర్శించిరి. ఆనాడు పీర్ల పండుగ యగుటచే సభ గావించుటకు వీలు లేదనిరి.

[illegible] రము శ్రీ ఒడ్డిరాజు రాజేశ్వరరావు రంగరావు గార్లను దర్శించిరి. సేవా ప్రదర్శనమునకు ఏర్పాటు [illegible] సగబడెను. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులును, శ్రీ రంగరావు [illegible] రాజేశ్వరరావు గార్లును, సేవాదళము తో కోటకు బైలుదేరిరి. కోటయందలి శిల్ప శిథిలములను వానినెల్ల దర్శించి తిరిగి హనుమకొండ చేరిరి. ఇచ్చట నుండిన కాకతీయ గ్రంథమాల, తెనుగు పత్రిక కార్యస్థానము దర్శింప దలచిరి కాని [illegible] సభ్యులు లేకుండినందున వీలు లేకపోయెను. ఆనాడు పెద్ద వర్షము కురియుటచే సభ గావించుట కవకాశము లేకపోయెను. రోడ్డు చాల బాధాకరముగా నుండినందున ఇమ్మనపుడు రైలుమార్గమున రావలెనని వచ్చెను. మంగళవారము నాటికి దయచేసి మేలునందే బైలుదేరవలెనని యుండిరి కాని, శ్రీయుత పర్చా రంగరావు ఒడ్డిరాజు రాజేశ్వరరావు గార్లు బలిమిచే ప్యాసింజరునందు బైలుదేరవలసిన వారైరి. మంగళవారము ఉదయము ఎనిమిది గంటలకు శ్రీ రంగరావుగారి భవనమునందు అల్పాహారవిందు గావింప బడెను. విందునకు శ్రీయుతులు డాక్టర్ రామమోహనరావు, కామాపంతుల లక్ష్మణరావు మున్నగు ప్రముఖులు విచ్చేసి యుండిరి. పది గంటలకు శ్రీయుతులు ఒడ్డిరాజు రంగరావు రాజేశ్వరరావు గార్లచే వీడ్కోలు బడి ప్యాసింజరులో సేవాదళమువారు సాయంత్రము నాలుగున్నర గంటలకు హైదరాబాదు చేరిరి.



వివిధ విషయములు

సక్లత్వాలగారు

శాపూర్జీ సక్లత్వాలాగారు అనారోగ్యముగ నున్నారు. మెడపై శస్త్రచికిత్స చేయుటకై ఆసుపత్రిలో గొంపోబడిరి

మధుర సత్యాగ్రహము

అయుధ శాసనోల్లంఘనము మధురలో నిన్నటి నుండియు పునలచేయబడెను

శుద్ధిప్రచారము

ఎరోడానందస్వామి మౌల్వానా మహమ్మదీయుల ౭౫ కుటుంబములను గొండియాయి హిందూ సభవారు శుద్ధిజేసి హిందూ మతములో చేర్చుకొనిరి. వీరు ౧౮౬౫ లో మనందు మహమ్మదీయులైనవారు.

వర్ణభేదము

ఎడింబరోలో నాట్యశాలల యజమానులు నల్లవారు స్వయముగావచ్చి డాన్సు చేయగూడదని ప్రకటన గావించిరి. మరికొన్ని హోటలులో నల్లవారు ఫలహారము చేయవచ్చునుగాని డాన్సు చేయగూడదనిరి. ఈవిషయమై భారతీయ విద్యార్థులు గొప్ప ఆందోళనము జరుపుచున్నారు.

వి. జె. పటేలుగారు

హిందూదేశము వచ్చుచు పటేలుగారు జెనివాకు చేరి సోమవారంరోజు జాతీయ కార్మిక కార్యాలయ కార్యవర్గమును దర్శించిరి.

"రంగేలారసూల్" తీర్పు

కలకత్తాయందు ఏబదివేల మహమ్మదీయులు సర్ అబ్దుల్ రహీం గారధ్యక్షతక్రింద బ్రహ్మాండమైన సభగావించిరి. అందుపై కేసుతీర్పు విషయమై ఇండియా గవర్నమెంటువారు కమీషను ఏర్పాటుజేసి విచారణ గావింప వలయునని తీర్మానింప బడెను.

హిందూదేశము మాయభూమి

ప్రతికాధిపతులును, గ్రంథకర్తలును ఆర్టిస్టులునైన నాయటి మెంబర్లునగు వాసపిసిల్ భోమిల్ గారు యూరోపా ఖండము, ఆసియాఖండము ఆఫ్రికా, ఆస్ట్రేలియా, అమెరికా మొదలైనవి దర్శించి ఢిల్లీకి వచ్చిరి

హిందూదేశమందు అంత్యజాలను బికులకన్న నెక్కువ నీచముగా చూచెదరనియు ప్రాచ్యదేశము లందు మతాభిమానము హెచ్చు కలదనియు ఇది మంచియో చెడ్డయో తాము చెప్ప జాలమనియు నుడివిరి. హిందూ వేదాంతమందు చాలావిమర్శకులుగల దనియు, డాక్టరు టాగూరుగారి గీతాంజలియును, ఋగ్వేదమును చాలమంది గ్రహించియున్నారనియు, అన్ని దేశములకన్న హిందూదేశము మాయభూమియనియు తానిచ్చటనుండి వెళ్ళుటవలన తృప్తి, ఆనిశ్చలప్రేమను ప్రతినిధితో నుడివిరి.

పశుబలులు

బొంబాయి జీవదయా జ్ఞాన ప్రచారక మండలి నుండి ప్రతినిధిగా బోయిన మాహాజ్ షాగారు "అహింసా మహాసభయందు" ప్రిటిషు ప్రభుత్వము వారును, దేశీయ, రాజులు దేవతలయెదుట బలునిమిత్తమై జరిపెడి ప్రాణిహింసలను నిషేధింపవలయునని తీర్మానము ప్రవేశ పెట్టిరి ఈతీర్మానము ఏకగ్రీవముగా నామోదింప బడెను

జాతీయ విశ్వవిద్యాలయము

మహాత్మా గాంధిగారిచే స్థాపింపబడిన జాతీయ విశ్వవిద్యాలయమువారు నిన్నటి సభయందు నూలు తీయుటను ప్రోత్సాహము చేయని సాంఘికాల తో సంబంధము నుంచగూడదని తీర్మానించిరి

పట్టుకోట్టాలి సత్యాగ్రహము

౩౦౧౧ దినములు గడచినవి. ౧౬౩ వాలంటీర్లు ౧౨౪౬ మంది పట్టుబడిరి. ఈ సంవత్సరముల విషయముల వాలంటీరు కారాగారముకేగిరి మరల సత్యాగ్రహములో పాల్గొనుచున్న వివరము తెలియవలెను మొప్పుకొనతేలు వాల్యపత్రిగారు మాసాయిలును,

కొనలసి యున్నారని విజ్ఞప్తి ప్రకటించెను. త్వరలో వార్షికోత్సవము జరుపబడును

సింధు పాఠశాల ప్రధానోపాధ్యాయులు

పాఠశాలాధికారసభవారు పట్టుమిత్రములగు ప్రధానోపాధ్యాయుడు ఆరోగ్యయుతుడు గావలయునని ప్రకటించిరి అందుకు ఎ ఎమ. మాధ్యాసుగారు దరఖాస్తు పెట్టుకొనిరి. వీరు ఆక్సన్ ఎమ ఏ పట్టభద్రులనియు డాక్టరు ఆఫ్ లిటరేచరనియు నెన్నుకొని నియమింపబడిరి వీరు బొంబాయి ప్రధాన మంత్రిగారు పాఠశాలను దర్శించుటకు వచ్చినప్పుడు ఆక్సఫర్డు విశ్వ విద్యాలయము గౌనుకూడ వేసుకొనిరి. ఒకదినమందు మాధ్యాసుగారిని విద్యాశాఖ యిన్స్పెక్టరు మొదలైనవారలు గౌరవించిరి

ఆక్సఫర్డు విద్యాలయమువారు మాధ్యాసుకు డిగ్రియివ్వలేదనుచున్నారు వీరు మెట్రికు ప్యాసైనారు కాని పట్టభద్రులుగారు. వీరెన్నడును దరహామ్ యూనివర్సిటీ నందు శిక్షితులు కాలేదని తెలియుచున్నదని "సింధు అబ్జరు వేటరు" పత్రిక ప్రకటించుచు ఈ విషయము విశదీకరించవలయునని మాధ్యాసుగారిని కోరుచున్నది.

ప్రపంచమునందలి గ్రంథాలయములు

ప్రాచీన గ్రంథాలయములు

అలెగ్జాండ్రియా పట్టణమున పూర్వము పెద్ద గ్రంథాలయ ముండెను. ఇందన్నియు వ్రాసిన గ్రంథములే యుండెను, వీనిసంఖ్య నాలుగు లక్షలు. దీనిని ౬౪౧ క్రీ శ మునందు ముసల్మానులు పరశురామప్రతి గావించిరి. ఎనిమిది రోజులవఱకు దహించుచునే యుండెను.

ఈజిప్టునందు ప్రసిద్ధి వహించిన గ్రంథాలయముండెను ఇందొకలక్ష గ్రంథములుండెను.

స్పెయిను దేశమునందు గొప్ప గ్రంథాలయముండెను. ఇందు ఆరు లక్షల గ్రంథములుండెను

ప్రస్తుత గ్రంథాలయములు

బ్రిటిషు మ్యూజియం గ్రంథాలయమునందు పాశ్చాత్యకవులు గ్రంథములు గలవు వాటి విషయమై మంచివరో ౪౨ మైళ్ల పొడుగుగను ఇందిప్పుడు ౧౬ లక్షల ముద్రిత గ్రంథములును, ౫౫ వేల వ్రాత ప్రతులును, మఱియు ౧౨ వేల లిఖిత పుస్తకములును గలవు ప్రతిసంవత్సరము ౪౦ వేల గ్రంథములు హెచ్చుచుండును.

ఫ్రాంసు నగరమున "బెబ్లి ఒథిమాక్ నెషనల్" అను గ్రంథాలయము గలదు దీనిని పదునాల్గవ లూయి ప్రక్రియతో స్థాపించెను. ఇది ప్రపంచమునందలి గ్రంథాలయములలోని గొప్పది. ఇందున్నట్టి వస్తువుల వివరము.—

౧ ౧౪ లక్షల గ్రంథములు

౨ ౫ వేల లఘు పుస్తకములు

౩ ౨ వేల లిఖిత ప్రతులు

౪. ౩ వేల ఫోటోలు

౫. లక్షన్నర పురాతన నాణెములు

౬. ౧౪ లక్షల శిల్పశాస్త్ర నమూనాలు ఇవి ఒక వేయి సంపుటములయందు గలవు

౭. ఒకలక్ష చిత్ర పటములు

ఇదిగాక ఫ్రాన్సు దేశమునందు మరియొక గ్రంథాలయము గలదు. దీనిని ఇంపీరియలు గ్రంథాలయమందురు ఇందు ౬ లక్షల గ్రంథములు, ౫ లక్షల లఘు పుస్తకములు, ౨౫ వేల లిఖిత ప్రతులు గలవు.

రుస్యాదేశమున నొక గ్రంథాలయము గలదు. ఇందు ౬ లక్ష ౫౦ వేల గ్రంథములును, ౩౧ వేల వ్రాత పత్రములును గలవు

ఇవిగాక ప్రపంచమునందు మరికొన్ని గొప్ప గ్రంథాలయములు గలవు ముఖ్యముగ అమెరికా దేశమునందు గలవి చెప్పదగినవి

గోలకొండ పత్రిక

ప్రథమ వారు సంవత్సర ఆషాఢ బ॥ ౬

బుధవారము

శిక్షణము

౧౩౪౧ నిజాంరాష్ట్ర నివేదికయందు ఆరోగ్యము వైద్యముగూర్చి విమర్శించియుంటిమి. ఇప్పుడు శిక్షణముగూర్చి నివేదించెదము.

విద్యాశాఖ — నివేదికా కాలమున ఆనరబుల్ నవాబ్ మసూదుజంగు బహద్దరు ... మసూదుజంగు యస్. ఆర్. మసూ ముసా॥ బి.ఏ.ఐ.ఇ.యస్. ఈశాఖాధ్యక్షులుగ నుండిరి. వారు సెలవుపైగొనినపిమ్మట ఉపాధ్యక్షులుగు సయ్యదు మహమ్మదు హుసేన్ సాబ్ కార్యభారము నిర్వహించిరి. మొత్తము మీఁద రాష్ట్రమంతటను ౪౦౦౧ పాఠశాలలుండెను. గతసంవత్సరముకన్న ౩౭ పాఠశాలలుతగ్గినవి. దీనికి కారణము ప్రాథమిక పాఠశాలలు తగ్గించుటయే. ఈశాఖావ్యయము రు ౭౦౦-౫౭ లు.

పాఠశాలల వివరము—౩౯౧౩ బాలుర పాఠశాలలు. ఇందు ౪ కళాశాలలు, ౩౧ ఉన్నతపాఠశాలలు, ౭౬ మాధ్యమిక పాఠశాలలు, ౩౧౪౬ ప్రాథమిక పాఠశాలలు. ౩ ట్రేయినింగు స్కూల్లు ౮ పరిశ్రామిక పాఠశాలలు ౬౫౭ ఇతరములు గలవు. ౬౮౮ బాలికాపాఠశాలలుగలవు. ఇందు ౧ కళాశాల, ౫ ఉన్నతపాఠశాలలు, ౧౫ మాధ్యమిక పాఠశాలలు. ౬౬౬ ప్రాథమిక పాఠశాలలు, ౪ ట్రేయినింగుస్కూల్లు ౧ పరిశ్రామిక పాఠశాల గలవు. ఉస్మానియావిశ్వవిద్యాలయ ఎల్ ఎక్. బీ. పరీక్షయందు ౨౨ గురును ఎం.ఏ పరీక్షయందు ౧౩ గురును, బి. ఏ. పరీక్షయందు ౨౦ గురును కృతార్థులైరి. ఈసంవత్సరము నందు నూటికి ఏబదిమంది ఉత్తీర్ణులైరి. మద్రాసు విశ్వవిద్యాలయ పరీక్షలయందు బి. యస్ సి లో ౩ గురును, బి ఏ లో ౧౪ గురును కృతార్థులైరి. బి. ఏ. ఆనర్సులో ఒక అభ్యర్థి కృతార్థుడయ్యెను. హైస్కూలు పరీక్షయందు ౨౦౩ గురును, ఉస్మానియా మ్యాట్రిక్ నందు ౧౦౬ గురును, కృతార్థులైరి. స్త్రీలలో బాలికలు కేంబ్రిడ్జి పరీక్షయందు ౧౭ గురును, హైస్కూలునందు ౯ గురును విజయము నొందిరి.

వాఙ్మయము ముద్రాక్షరశాల — నివేదికా కాలమున ముద్రితమైన బడిన గ్రంథముల సంఖ్య ౨౫౬. ఇందు ౯౫ మతమునీతి, ౩౫ న్యాయశాస్త్రము, ౮ చరిత్రలు, ౯ పద్యకావ్యములు, నాటకములు, మిగతవి ఆరోగ్యము, విద్య మొదలగువాని కిసంబంధించినవి. ఉస్మానియా విశ్వ విద్యాలయ భాషాంతరీకరణశాఖవారు ౧౦ ప్రకృతి శాస్త్రములు చరిత్ర, వేదాంతమునకు సంబంధించిన గ్రంథములు ప్రకటించియున్నారు. అయిదు క్రొత్త ముద్రాక్షరశాలలు స్థాపింపబడినవి. మూడు పత్రికల కనుమతి యొసంగబడినది.

నక్షత్రశాల — టి. పి. భాస్కరన్‌గారు ఎం. ఏ. ఎఫ్. ఆర్. ఏ యస్. ఈ శాఖాధికారులుగ నుండిరి. నివేదికా కాలమున ఈ శాఖవారు ఆస్ట్రోగ్రాఫిక్ క్యాటలాగ్ (Astrographic Catalogue) తయారు చేయుట యందే నిమగ్నులయి యుండిరి. దీనియొక్క అయిదవ సంపుటము సంపూర్తి అయినది. ఇంతియగాక జ్యోతిష్య శాస్త్రపట్టికలును, వాతావరణ రికార్డులను తయారు చేసిరి. ఈశాఖావ్యయము రు ౩౪ ౧౫౧లు.

పరీక్షా ఫలితములు యుత్సాహకరముగనే యున్నవి. అయినను ఉస్మానియా విశ్వవిద్యాలయ మెట్రిక్యులేషన్ పరీక్షయందు కృతార్థులయిన అభ్యర్థుల సంఖ్య నిరుత్సాహకరముగనున్నది. దీనికి కారణము విద్యార్థులకు మంచి శిక్షణ నొసంగపోవుటయే అయి యుండవచ్చును. ఇంతవరకిటులనే యున్నది. ప్రాథమిక పాఠశాలలు తగ్గింప బడినవి. దీనికారణము లేవియో నివేదిక వలన తెలియుటలేదు. పూర్వము ప్రతిగ్రామమున నందొక ప్రాథమిక పాఠశాల స్థాపింప బడియుండెను. విద్యాశాఖాధి కారుల తనిఖీలేనందున ధనవ్యయమగుచుండెనే కాని శాల బాలికలు లాభము పొందకుండిరి. ఇట్టి వ్యయభారము హెచ్చుటచేతనే ప్రాథమిక పాఠశాలలు తగ్గింపబడి యుండవచ్చును. పాఠశాలలనుపక్రమ పద్ధతులపైననేర్పాటుచేసి తగు ఉపాధ్యాయుల నియమించి వెంట వెంట నాజరులు తనిఖీ చేయుచున్న ప్రజలుపాఠశాలల వలనలాభము పొందజాలరా? ఈరాష్ట్రమున చదువువచ్చిన వారిసంఖ్య యెంత స్వల్పమో అందరికిని విదితమే. అట్టియెడ ప్రభుత్వమువారు చదువువచ్చిన వారిసంఖ్య హెచ్చు చేయుటకు ప్రయత్నించుట ధర్మము కాదా?

స్థానిక వృత్తాంతములు

ఇంగ్లీషు ప్రొఫెసరు

సిటీకాలేజి ఉపాధ్యాయులగు శ్రీ బంద్రన్ గారు బి ఎ బి. టి ఉస్మానియా విశ్వ విద్యాలయ కళాశాలయందు ఇంగ్లీషు పండితులుగా నియమింప బడిరని తెలియుచున్నది

రెసిడెంటుగారు

శ్రీరన పియూల్సు క్రంపుగారు గత శనివారము నాడు సిమ్లానుండి తిరిగివచ్చిరి

న్యాయశాఖా మంత్రి

నవాబు సర్ అమీన్ జంగు బహదురు గారు ఉన్నత న్యాయస్థానము తనిఖీ చేయుటకు పోయియుండిరి. కొంతతడవచ్చట సభయందుండి కొన్ని అభియోగములను పరిశీలించి న్యాయవాదుల వాదము వినిరి.

మోసగాండ్రు

ఒకడు కొన్నిరోజులనుండి తాను మంత్రశాస్త్ర పరుడనియు పరులకు నమ్మకము గలిగించుచుండెను. కొంతర కట్నములు సమర్పించుచుండిరి. తనకెంత పైకమవసరమున్న తాను తెచ్చుకొనగలననియు చెప్పుచుండెను. కొందరికి ౫౧ రూప్యముల నిచ్చెను. ఒక నాడు మధ్య రాత్రి వీరలమునకు ౫౧ — ౫౧ రూప్యములు పుచ్చుకొని బంగారు తీపుల నిచ్చెను. ... వెనక రహస్యముగా ... సమీపముననున్న తన ... కారిణికి తెలిపెను. ఇతడు రక్షక భటులచే పోలీసుస్టేషనుకు తేబడెను. ఇత్తడి లోహపు పూతముగాసిన ... నిజ ... యుంచి యున్నాడని తేలినది

నిజాం ప్రభువుగారు

మహా ఘనత వహించిన నిజాం ప్రభువుగారు సోమవారము సాయంత్రము ప్రొఫెసర్ పరశురామరావు గ్రాండు హైను సర్కసును వీక్షించిరి. రాత్రి ౧౦ గంటలకు ఆట ముగిసెను.

సాంఘిక పరిశ్రమల శాఖ

కార్యదర్శులగు కాశిన్సుగారు కొటన్ ... టీయుంపు పోల్గొనుటకై బొంబాయి నగరము వెడలిరి.

కేశవయ్యంగారు

నిజాం కాలేజి అర్థశాస్త్ర ఉపన్యాసకులగు ఎస్ కేశవయ్యంగారు గారిని హైదరాబాదు సివిల్ సర్వీసు ... గా నెన్నుకొన్నారని తెలియుచున్నది.

కాలవృష్టి నివేదిక

ఈ వారమంగు సామాన్యముగా వాన కురిసిన ... నగరమున ౧౬-౪౦ అంగుళములు

పునాస చేలుపడిగుట ముగిసినది పైరు బాగుగనే యున్నది సరాసరి బాగుగనే యున్నది

పత్తి, జొన్నలు, రాయచూరు, బీదరు జిల్లాలయందు మిడతలు ... తెలంగాణమునను పశువుల మేతకు యిబ్బంది కలదు

రాయచూరు జిల్లాయందు పనిచేయుచున్న కార్మికుల సామాన్య సంఖ్య ౧౧౧౫౧.

పండిత న్యాయమూర్తి గిరిరావుగారికి సన్మానము

హైదరాబాదు నందలి నిజాంరాష్ట్ర కర్ణాటక సంఘమువారు గత శుక్రవారమునాడు న్యాయమూర్తిగారికి శ్రీయుత శ్రీనివాసరావు కొర్లహళ్ళిగారి భవనమున సాయంత్రము ౬½ గంటల వేళ సన్మాన సభ జరిపిరి. ఆరంభము శేషగిరి స్వాగత గీతము జరిపెను. తరువాత శ్రీ కొర్లహళ్ళిగారు కన్నడ భాషయందు న్యాయమూర్తిగారి గుణ గణములను ప్రజ్ఞా విశేషమును పొగడుచు వినతి పత్రము చదివిరి. తరువాత పండిత కేశవరావు (పూర్వము న్యాయమూర్తి) గారు ఉర్దూ భాషయందు శ్రీ న్యాయమూర్తిగారిని ప్రశంసించిరి. పిమ్మట శ్రీయుత రామచంద్రరావు హైకోర్టు వకీలుగారు కన్నడ భాషయందు ఉపన్యసించుచు, నిజాం రాష్ట్రములోని కర్ణాటకులు వృద్ధి మార్గమున సోదరులగు ఆంధ్ర మహారాష్ట్రుల కంటె వెనుకబడి యుండుటను వివరించి చూపి వారి యభ్యుదయమునకై న్యాయమూర్తిగారి వంటివారు మున్ముందు చేయవలసిన పని కలదని చూపి, వారి సానుభూతిని ప్రార్థించిరి. తదనంతరము శ్రీ ముద్దు విఠాసు దేవ రావుగారు హాస్యరస భరితములగు తమ „అరవ పురాణము" ను „పాప్పారఖు సంభాషణము" ను ప్రదర్శించి ప్రేక్షకుల నవ్వించిరి. అటుపైన పండిత న్యాయమూర్తిగారు కర్ణాటకమున ప్రాస్తావికముగ ప్రసంగించిరి. తరువాత అల్పాహారవిందు జరిగెను. సుమారు ౨౦౦ మంది సభాసదులు పాల్గొనిరి. ఎక్కువగా హైదరాబాదులు కర్ణాటకులు. ఆంధ్ర మహారాష్ట్రులలో కొలది మందియే వచ్చియుండిరి. సభాంతమున కృతజ్ఞతా వందనము అర్పింప బడెను. నిజాం రాష్ట్ర కర్ణాటక సంఘమునకు మాతృభాషాభివృద్ధికై సాలుకు వందల వితాళము న్యాయమూర్తిగారు దానము చేసిరను వార్త ప్రకటింప బడెను. సభ (౬) గంటలకు సమాప్త మయ్యెను. సభాసదుల ఛాయాపటము తీసికొన బడినది.

నిజాంరాష్ట్ర కర్ణాటక సంఘమును ఈ సంస్థ సుమారు (౩) వర్షముల క్రింద స్థాపిత మైనది. దీని యధ్యక్షులు పండిత గిరిరావుగారు. ౧౬ లక్షల కంటె ఎక్కువ సంఖ్యగల నిజాంరాష్ట్రమున వసించుచున్న కర్ణాటక సోదరులలో వ్యక్తిత్వము పాదుకొల్పుట వీరి భాషాభివృద్ధికి తోడ్పడుట నిస్సంశయము. పండిత గిరిరావుగారికి ప్రభుత్వము వారిచ్చిన గౌరవమును గ్రహించిన కర్ణాటక సోదరులు తమలో ప్రతి యొకనికి లభించిన గౌరవముగా సంభావించి యుత్సాహము వెలిబుచ్చిరి. ఈ రాష్ట్రము నందు ఆంధ్రుల కంటె తక్కువ సంఖ్య గలవారైన, పురాతన చారిత్రిక గౌరవముగల ఆంధ్రులకిట్టి సంతోష ప్రదమగు సమయము చెప్పుకొన వచ్చునో చూడవలసి యున్నది.

రాజ కుమారుల ఉపాధ్యాయుడు

శ్రీంటను మాస్టరుగారు మాతృదేశమగు ఇస్ట్రేలియానుండి తిరిగి వచ్చియున్నారు.

సేనా నాయకుని రాక

ఐదు దినములకు ౨౧ వ తేదినాడు భారత సేనా నాయకులగు సర్ విలియం బర్డువుడు గారు ఇచ్చటికి రానున్నారు.

ప్రభుత్వాజ్ఞ

హైకోర్టు నందలి శేషీ సి/రాయలును, ముప్తీ సుబహాన్లును, అధికారుల పదవుల వచ్చుచున్నప్పుడు వీరు పెట్టుకొనవలయునని యేర్పాటు గావింపబడినది.

గణేశ మండలి సభ

శుక్రవారము (౨౪) తారీఖు సాయంత్రము గౌలీగూడెము నందలి శ్రీ గణేశ మండలి సభ భవనమున సభ జరుగును. గణేశ ఉత్సవ కార్యదర్శులు యెన్నుకొనబడుదురు.

మండలి కార్యదర్శి.

లోకల్ఫండు కార్యదర్శి

నవాబు నవాబు యారుజంగు బహద్దరు స్పెషల కార్యదర్శిగ నియమింప బడిరి. లోకల్ఫండు శాఖ కొరకు నియమింప బడలేదు. ఈ కార్యము భూమ్యాదాయ శాఖ కార్యదర్శులగు టామ్సుగారు నిన్నటినుండి చేయుచున్నారు.

న్యాయవాది పరీక్ష దరఖాస్తులు

దీనికొరకు దరఖాస్తు పంపువప్పుడు పేరు, తండ్రిపేరు మొదలగునవి ఇంగ్లీషుగ వ్రాయుట క్రమముగ లేకుండుచున్నారు. కావున ముందు అభ్యర్థులు దిగువ విషయములు గమనింప వలయును —

(౧) దరఖాస్తు న్యాయవాదుల పరీక్షా శాసనము సెక్షను ౯, ౧౦ ప్రకారముండ వలయును.

(౨) పరీక్షా రుసుము మనియార్డరు ద్వారా పంపినను లేక వేరేవిధముగ నయినను పంపునప్పుడు పేరు, తండ్రిపేరు విడివిడిగ బాగుగ వ్రాయవలయును.

నాభోళాలో అల్లరులు

గడచిన (౨) వ తేదినాడు, నాందేడు జిల్లా హద్దు గావునకు సమీపమున నుండు పై గ్రామములో హిందువుల కోళికా దేవాలయమున పూజ జరుగుచుండెను. పగలు పన్నెండు గంటల వేళ సుమారు (౫౦౦) తురకలు దేవాలయములో ప్రవేశించి అల్లరి చేసిరి. ౧౫ మందికి బలమైన గాయములు తగిలినవి. సమీపమున నుండిన పోలీసువారు సమయమునకు పిక్కబలము చూపిరి. ఈ దేవాలయమునకు మసీదుగాని పంజాలుగాని పీర్ల కొట్టముగాని ఏవియులేవు ఎందరికో కర్రలదెబ్బలును, రాళ్ళదెబ్బలును చెప్పులు తగిలినవి కొందరియొద్దనుండి ద్రవ్యము తీసుకొని బావిలోని నీళ్ళు చెడిపిచేసిరి. దేవాలయములోని విగ్రహము భగ్నము చేయబడినది. గ్రామస్థుల ఇండ్లపైన రాళ్ళవర్షము కురిపించిరి. పోలీసు ముఖ్యాధికారి మాత్రము ఇల్లువదలి బయటికి రాలేదు అతడు మున్సిఫుకును, డాక్టరుకును టెలిఫోను పంపెను మరునాడే యిద్దరు ఉద్యోగులువచ్చి గాయపడినవారి వాఙ్మూలములు పుచ్చుకొనిరి. వీరు వచ్చినతరువాత పోలీసు ముఖ్యాధికారి ధైర్యము తెచ్చుకొని బయటకు వచ్చెను. అధికారుల సంగతి పంచనామాలు తెలుసుకొని స్వస్థలమునకు పోయిరి. ముందేమి జరుగునో తెలియదు. ఇంతవరకు ఏమియు జరిగినట్లు కానరాదు. గ్రామస్థుల మనస్సులు యింకను కుదుట పడలేదు. ఇట్లని నిజాం విజయ పత్రికకు గ్రామస్థుడగు విలేఖరి వ్రాయుచున్నాడు.

మహాత్మునికి పంపిన తంతి

సికిందరాబాదు పౌరులు గాంధీ మహాత్మునకీ క్రింది తంతివార్తను గత సోమవారమునాడు పంపిరి.

సికింద్రాబాదునందలి నల్లగుట్ట వీధిలోని ౧౧ అస్పృశ్యుల (చెప్పులు కుట్టువారి) యొక్కయు, మారేడుపల్లిలోని ౩ సవర్ణహిందువుల యొక్కయు, బాలములలో సహపంక్తి భోజన మిత్రమండలి ద్వారా శ్రీ ... మీ ఉపవాస సందర్భమున జరిగినది. ఎంతో శ్రమపడి ఈ మహాకార్యమును నిర్వహించి నందుకు దక్కన్ సమాచార సేవా సంఘము వారు అభినందింపవలసినది.

న్యాయస్థాన వార్తలు

కోడలి హత్యాప్రయత్న అభియోగము

౧౧ షహరేవరునాడు ఈ వ్యవహారములో విచారణ జరిగినది. పోలీసు పక్షమున సాక్ష్యము పూర్తియైనది.

కథ యేమనగా, ఉస్మాను షాహీలో నుండు నొక పుట్టుకొన్నప్పుడే హిందూ దుకాణదారు జగన్నాథు అను వానిబిడ్డ ౪ ఏండ్ల బాలికను, భిరాగీ యనువాడు ఎత్తుకొనిపోయి తప్పించుకొనెను. పోలీసువారు తలాషు చేసి బోళీకోనకు పోయినతరువాత ౧౬ దినములకు నిందితుని యింటిలో పట్టుకొనిరి. నిందితుడు పిల్లనెత్తుకొని పోయి దానికి కరీంబీ అను పేరుపెట్టి పెంచెనని నేరము. పిల్ల సాక్ష్యమును తల్లిదండ్రుల సాక్ష్యము, మరియొక బాలుని సాక్ష్యమును, పోలీసు అమీను సాక్ష్యము అయినవి ౨౦ షహరేవరు తేదీ నిర్ణయించినారు. ఇతర సాక్షు జరుగును.

గుల్బర్గా న్యాయవాదుల అభియోగము

గుల్బర్గా న్యాయవాదులు విద్యాశాఖాధికారులపై తెచ్చిన ఫౌజ్దారి అభియోగములో, గుల్బర్గా న్యాయాధిపతి తాను ఆనాటి సభలోనుండిన సంబంధమున ఈ వ్యవహారమును విచారించ జాలననియు, వేరొక న్యాయస్థానమున కంప వలసినదనియు వ్రాసి యుండెను కదా. గత ౧౧ షహరేవరునాడు హైకోర్టు న్యాయమూర్తులు ఈ విషయమును ఆలోచించిరి హైకోర్టు న్యాయాధిపతులలో నొకరు ఈ యభియోగమును విచారింప వలయుననియు, ఈ విషయమును విచారించుటకు న్యాయమూర్తి నవాబు హసీంయారు జంగు బహద్దరుగారు నియమింపబడిరి. విరు త్వరలోనే విచారణ సలుపుదురు.

మున్సిఫ్ దర్జా వకీళ్ళ ఎన్నిక

మున్సిఫ్ దర్జా పరీక్షలో మొదట కృతార్థులైన వారుగాక మరి ౨౫ మంది కృతార్థులైనట్లు హైకోర్టు వారు ప్రకటన పత్రము అంటింపబడినది.

మార్వాడీ హత్యా అభియోగము

టప్పాల బజారులో గడచిన సారము హోటిలో మార్వాడీ ఒక అరబువలన చంపబడిన వార్త ఇదివరకు ప్రకటింప బడినదికదా. ఈ కేసుము నగరపు పోలీసు వారి వలన విచారింప బడినది ౧౨ షహరేవరు నాడు ఫౌజ్దారీ బల్దా సెషను వారియొద్దకు దాఖలు కానున్నది.

న్నారు. ఈ పండుగ చాల సొగసుగ ప్రాముఖ్యతగలది. దీనికి చుట్టుపట్టుల గ్రామములనుండి వేలకొలది జనులు వచ్చెదరు. మహాకాళి దేవాలయములో ఉరుగు తీరు హింసపూడ చాల తగ్గింప బడెను. సమితివారు ముందు సంవత్సరము ఇంతకంటె శ్రేష్ఠమగు ఫలితము కలుగునని నమ్ముచున్నారు.

మెదకు మున్సిఫునకు మందలింపు

మెదకు మున్సిఫు మీరు జవాబు ఖాజీ జంగు గారు మీరు ముఖ్యమ్మదఖీ షాహ్ వకీలు గారిని అవమానకరమగు పదజాలమును ఉపయోగించినారని గాను వారిపై న మానవష్టపు అభియోగము తేదలచి, ఈ విషయమున సెలవిమ్మని వకీలుగారు హైకోర్టునకు దరఖాస్తు పెట్టుకొనిన సంగతియు, మౌల్వీ సాహెబా అబ్దులలీ వకీలు గారు పై వకీలు పక్షమున వాదించిన సంగతియు ఇది వరకే మా పత్రికలో ప్రకటింపబడి యుండెను.

ఇటీవల హైకోర్టు న్యాయాధీశులు ఇంతెజామియా ఇజ్లాసులో ఈ విషయమును వాలోచించి ఈ క్రింది విధమున తీర్పు చెప్పిరి —

"జాబితా ఫౌజ్దారి (౨౦౧) దఫా క్రింద పెట్టబడిన ఈ దరఖాస్తును, వకీలు గారు చేసిన వాదమును పూర్తిగ ఆలోచించితిమి. ఈ విషయమున మున్సిఫు గారి జవాబు ఖులాసాపూర్వకముగా తెప్పించుకొంటిమి. అభియోగము తెచ్చుటకై సెలవు ఇచ్చుటకు మాకు తగిన కారణము కనుపడుట లేదు. ఇక ముందు తన వ్రాతలలో కొంచెము జాగ్రత్త వహించుచుండవలెననియు, అవసరమునకు మించిన ఆవేశము తెచ్చుకొనినట్లు వ్యక్తమగుచున్నందున ఇట్టి వ్రాతలను న్యాయ విచారణా కార్యమందు వ్రాయ గూడదనియు మున్సిఫునకు వ్రాయుట మాత్రము ఆవశ్యకమై యున్నది. తీర్పుయొక్క నకలు మున్సిఫుగారికి పంపవలెను. గాని దరఖాస్తు దాఖలు దఫ్తరు చేయవలెను."

ఉప్పల

(ప్రత్యేక విలేఖరి)

కాలస్థితి

గత రెండువారములనుండి కొద్ది గొప్పవర్షము కురిసినది. కర్షకులు నాట్లు వేయుచున్నారు. "అంగట్లో అన్ని వున్నవి కాని అల్లునోట్లో శని ఉన్న దన్నట్లు" ఈ గ్రామమున రెండు తటాకములు కలవు. గత రెండు సంవత్సరములనుండి సరిగా వర్షము లేనందున చెరువులలోనికి నీరు రానులేదు. ఈ సంవత్సరము కూడ కాలువ లేదు. ఇంతవరకు చెరువులలోనికి నీరు రానిదానికి కారణమనే చెప్పుకొనుచున్నారు. కాని ఎవరును కాలువ తీయించుటకు ముందుకు వచ్చుటలేదు. గ్రామము కింది సమీపమున నున్న కమలాపురము చెరువులో కొద్దిగ నీరు వచ్చినది. ఇంకను నీరు రావలసియున్నది. వచ్చినచో ఈ గ్రామమునకు కొంత సహాకారి కాగలదు. గ్రామాధికారులును ఇతర ప్రముఖులును గొరితనము వారును ఈ కాలువ సిద్ధము చేయు విషయమున శ్రద్ధ గైకొని కర్షకుల దురవస్థ తొలగింపప్రార్థన! అడుగనిదమ్మ డైన పెట్టనన్నట్లు పురజనులు దొరతనమువారి యొద్దకు పోయి మొరబెట్టుకొనిన గదా దొరతనమువారు శ్రద్ధ గైకొనుట.

రాకపోకలు

మహారాజశ్రీ నవాబు ... శుక్రవారమునాటి పగటి బండిలో ఓరుగల్లు సుబేదారు మౌలవీ దోస్తుఅలీఖాన్ సా|| గారు పర్యటనార్థము ఇచ్చటికి విచ్చేసిరి. ౧౦ వ తేదీన జంగీల పేటకై బయలుదేరిరి. కాని వర్షముచే పేటకు పోలేక ఇచ్చటనే నాలుగు దినములు విశ్రాంతి పొంది ౧౧ వ తేదీ సోమవారమునాడు మీరు పెంబర్తికి వెడలిరి. వీరు నవాబు మెహిదీనుయారజంగు బహద్దరువారి పుత్రులు. తండ్రిగారివలెనే వీరును న్యాయబుద్ధితో పరిపాలన గావింతురని నమ్ముచున్నాము.

గ్రామసమాచారములు

కొలనుపాక

(ప్రత్యేక విలేఖరి)

కాలస్థితి

మృగశిరారంభమునుండి యిప్పటివరకు వర్షములు బాగుగ కురిసినవి. చెరువు, కుంటలు సగముకు నిండినవి. పునాసచేలు వృద్ధి చెందుచున్నవి. ఇక వర్షము కురిసిన చేలు చెడిపోవునని రైతులు భయపడుచున్నారు. వరి పైరునాటు జరుగుచున్నది. పశువులమేత యిబ్బంది తొలగుచున్నది.

పైమాయిషు

రెండు నెలల క్రింద రివిజన్ పైమాయిషు జరిగినది. మూమ్మాయి మొహరం నెలలో జరుగునని అనుకొనుచున్నారు.

సోమేశ్వర దేవాలయ అభియోగము

సుమారు ఆరునెలల క్రింద దేవాలయపు పూజారులగు తమ్మళివారు గ్రామ రైతులపైన బల్వా మొదలగు నేరముల మోపి భువనగిరి తాలూకా కోర్టులో అభియోగము పెట్టియుండిరి. పూజారులు సక్రమముగ పూజ చేయుటలేదనియు, ఆచార వ్యవహారములు చక్కగ లేవనియు, ప్రజలు వారిని తొలగించి జంగమయ్యల నేర్పాటుచేసిరి. కొన్నిదినముల పిదప వారే మరల దేవాలయమాక్రమించుకొని రక్షకశాఖవారికి నివేదించిరి. అందువలన ఒక సంవత్సరము పిదప రక్షకశాఖవారు చర్యపుచ్చుకొని ౧౫ మందిని నిందితులుగా చేర్చి చాలాను చేసిరి. భువనగిరికోర్టులో ఆరు నెలలు యీ అభియోగము జరిగి గతివారమున నిందితులు నిర్దోషులని తీర్పు వినపించబడెను. ఈ అభియోగమునందు చేర్చబడిన ప్రముఖులు మరల ముద్దాయిపై అభియోగము పెట్టెదరో చూడవలసియున్నది. సోమేశ్వర దేవాలయము పూజ ప్రస్తుతము బ్రాహ్మణులు చేయుచున్నారు.

జమాబంది

ఈ తాలూకా (జాగీరు) జమాబంది యింకను కాలేదు. దీనికి కారణము తాలుకాదారుగారు అస్వస్థతగ నుండుటయే.

పాఠశాల

పాఠశాలయందు తగిన చదువు జరుగుటలేదు. కొందరు విద్యాభిమానులు ప్రత్యేకముగ పంతులును నియమించి తమ బాలురకు విద్యగఱపించుచున్నారు.

గ్రంథాలయము

ఇపుడు గ్రంథాలయము దీర్ఘనిద్రయందున్నది. శ్రద్ధవహించెవారె లేరు.

విచిత్రమరణము

ఒక గొల్లవాడు రాత్రి భుజించి పరుండి తెల్లవారువరకు చనిపోయెను. అతడు ఆరోగ్యముగనే యుండెను. ఇట్టి విచిత్ర మరణమునకు కారణము తెలియలేదు. అయినను విషపుపురుగు కరచి చనిపోయినాడేమోయని అనుకొనుచున్నారు.

రంగశాయిపేట

(స్వకీయ విలేఖరి)

కాలస్థితి

ఇచ్చట వర్షములు మంచిగనే కురిసినవి. వరి పైరుకు కావలసినన్ని నీళ్లు చెరువులలోనికి వచ్చినవి. పునాసలు వేయుట ప్రారంభమయినది. కర్షకులు వరి పైరు వేయుట కారంభించియున్నారు.

కరీంబాదు సప్తాహము

ఇచ్చటి కాపురస్థులగు బ్ర|| శ్రీ|| శ్రీ తిరువళ్లూరు రామచంద్ర శాస్త్రిగారు కరీంబాద (జాగీరు) నందు ప్రభవ సంవత్సర ఆషాఢ శు|| ౮ గురువారము మొదలు ప్రభవ సంవత్సర ఆషాఢ శు|| ౧౫ గురువారమువరకు సప్తాహ మహోత్సవమును జరిపిరి. ఈసందర్భమున ప్రతిదినము బ్రాహ్మణ అన్నదానము జరిగినది. మొహరం పండుగలయందు ఈ సత్కార్యము నిర్విఘ్నముగా నెరవేరుట సంతోషకరము.

ఓరుగల్లు విఠలరుక్మాబాయి నవరాత్రములు

ఇచ్చటి కాపురస్థులగు బ్ర|| శ్రీ|| పులిగిళ్ల వేంకటరామ నర్సయ్య శాస్త్రిగారు ఆషాఢ శు|| ౧౫ గురువారమువరకు వాడుక ప్రకారము ఇచ్చటి రామలింగేశ్వరాలయమందలి ఒకభాగమునందు శైవనవరాత్రములను జయప్రదముగా జరిపిరి. ఈ సందర్భమున ప్రతిదినము బ్రాహ్మణుల కన్నదానమును భజన, పురాణము మున్నగునవి జరిగినవి. పై ఆలయమునందలి మరొక భాగమునందు కమలాపుర వాస్తవ్యులగు బ్ర|| శ్రీ|| రామాక రాధాకృష్ణయ్య గారును బ్రాహ్మణ అన్నదానముతో సహా పై నవరాత్రములు జయప్రదముగా జరిపిరి. ఈ సత్కార్యములు నిర్విఘ్నముగా నెరవేరుట ఎంతయో సంతోషదాయకము.

శ్రీ శ్రీ పుష్పగిరి భారతీ స్వాములవారు

వీరు మడికొండయందు నివసించి యున్నారని ప్రకటించి యుంటిమిగదా! అచ్చట ఆషాఢ శు|| ౧౬ మంగళవారమునాడు స్వామివారి అంభారిసేవ జరిగినది. అచ్చటినుండి ఆషాఢ శు|| ౧౭ బుధవారమునాడు చాతుర్మాస్య వ్రతము జనగామ తాలూకాయందు చేరిన కురచపల్లియను గ్రామమున జరుపుటకై బయలుదేరిరి. వీరిని ఈ వ్రతము వర్షాకాల తాలూకాలో చేరిన కరరాత్మకూరు యను గ్రామమున జరుపుటకై అచ్చటి ప్రముఖులగు శ్రీయుత పింగిలి ప్రతాపరెడ్డిగారు ఆహ్వానించినట్లు తెలిసినది కాని శ్రీవారు ఈ వ్రతమును కురుచపల్లియందే జరిపి ఆశ్వీజమాసమునందలి నవరాత్రములు కరరాత్మకూరునందు జరిపెదరని తెలియుచున్నది. శ్రీ స్వామివారు తమ పర్యటనమునందు సంఘ సంస్కరణము గావించెదరని మా యాశయము!

గృహపరిశ్రమలు

గృహ పరిశ్రమ లభివృద్ధిజేయు విషయమై బొంబాయి ప్రభుత్వము నియమించిన విచారణ సభవారు నివేదిక ప్రకటించిరి. పరిశ్రమలు వైశ్యకుల భారతీయులుండవలయుననియు, స్వాతంత్ర్యము, బాయిలరు ల శాఖలు ప్రభుత్వ శాఖలుగా నుండవలయునని యభిప్రాయపడిరి. ధనము లేనందువలన స్వల్ప పరిశ్రమల గురించియే ఫలితాలిక్కువ వచ్చెను.

కేంద్రసంఘ వార్తలు

నారాయణాంధ్రభాషా నిలయము, సిరిసిల్లా

హైదరాబాదు నాయీసంఘ నాయకులగు జనపాల రఘురాంగారు మాకిట్లు వ్రాయుచున్నారు:—

అయ్యా

నేను శ్రావణ బ॥ ౧౧ నాడు సిరిసిల్లలోని శ్రీనారాయణ ఆంధ్రభాషా నిలయమును చూచుటకు వెళ్లితిని. అచ్చటి కార్యనిర్వాహణా పద్ధతిని జూచి నేను మిక్కిలి సంతసించితిని. ఈ నిలయము, విద్యా ప్రియులును, మాతృభాషాభిమానులునగు శ్రీయుత వేంకట కోనాశాస్త్రి వర్ దేశాయిగారి పోషకత్వమున రక్తాక్షి సంవత్సరమున స్థాపితమయ్యెను. దీనియందు ప్రస్తుతము డెబ్బదిమంది సభాసదులు గలరు. నెల యొక్కంటికి సుమారు ౨౦ రూపాయల ఆదాయము వచ్చుచున్నది. ఇందలి ఆంధ్రసంస్కృత గ్రంథముల సంఖ్య (౪౯౦) ప్రతి దినమున నిలయమునకు వచ్చువారి సరాసరి సంఖ్య సుమారు ఎనుబదివరకున్నట్లును, ఇండ్లకు పుస్తకములను తెప్పించుకొనువారి సంఖ్య అంతకంటె ఎక్కువగా నున్నట్లును తెలిసినది. గోలకొండ, నీలగిరి మొదలగు ఆంధ్రపత్రికలును, ముషీర్, రహబర్, మొదలగు ఉర్దూ పత్రికలును, తెప్పించబడు చున్నవి. కార్యదర్శిగారి ప్రయత్న ప్రోత్సాహముల వలన స్వల్పకాలములో నిలయ మందిరము నిమిత్తము మూడు వందల రూపాయలు నిలువచేయ గలిగిరి. నేను వారి కార్యోత్సాహము గని మిక్కిలి ఆనందించితిని. వీరు ప్రభుత్వోద్యోగులయ్యు, నిలయాభివృద్ధికై అవిశ్రాంతముగా పాటుబడు చున్నారు. పరమాత్ముడీ మనదేశ సోదరు లందరికిని ఇట్టి యభిమానమును గలిగించ ప్రార్థించు చున్నాను.

శ్రీచాత్తాద వైష్ణవసభ

ఈసభ కార్యదర్శిగారు మాకిట్లు వ్రాయుచున్నారు —

ప్రభవ సంవత్సర శ్రావణ శు॥ పౌర్ణమి శుక్రవారము దినమున ముషీరాబాదులోని శ్రీరామ మందిరమున జరుగబోవు మహాజనసభ యందు ఈక్రింది యంశములు ఆలోచింప బడును —

౧ శార్వా కార్యములయందు శ్రీవైష్ణవుల ఆవశ్యకత

౨ వాణిజ్యవృత్తి నారంభించుట

౩ స్వమతాచారమును దెలుపు నొక యాంధ్ర గ్రంథమును సిద్ధపఱచుట

౪ స్త్రీలను చేతిపనుల నేర్పించుట

౫ శ్రీవైష్ణవ పంచిక నేర్పఱచుట

౬ బాలబాలికా విద్యా వ్యాప్తి సల్పించు టెట్లు

౭ చిత్తశుద్ధి కొఱకు సంస్కారముల నాచరణలోనికి దెచ్చుట

౮ నిషిద్ధ పదార్థములను విసర్జించుట

౯ ముద్రణకార్య శేత్రము సిద్ధపఱచుట

౧౦ సంఘ శాఖలకుదగిన తావుల నేర్పఱచుట

పై విషయముల యావశ్యకతను గూర్చి యుపన్యసించగోరువారు తమ యుపన్యాసములను ఆషాఢ బ॥ ౧౦ లోగా కార్యాలయమునకు పంప బ్రార్థితులు. మత సోదర సౌకర్యములనుబట్టి వారందరు పేటలను గాని, గ్రామములను గాని సమీపముగా నుండు కనీసము ౨౦ మంది సమావేశమగు ప్రతి తావునను నొక శాఖా సంఘము నేర్పఱచి ఆసంఘములో నుండు నొక యోగ్యుడగు విద్యావంతుని సంఘ కార్యదర్శిగా నియమింప వలయునని కేంద్రసంఘము వాంఛించుచున్నారు. మతమునందు ఎక్కువ మహోదయులకు స్వమత సేవాభిలాష గలిగి యున్నను వారు విలంబనకు సమయము స్వేచ్ఛగా యున్నారని మాకు తెలియని విషయము కాదు. కావున యిట్టి పుణ్యపురుషులు ఈసమయమును వ్యర్థపుచ్చక పూర్ణ ప్రయత్నమొనర్చి నియమములను ననుసరించి కొన్ని సంఘ శాఖల తావులను వ్రాసి మరియు ఉపన్యాసములను సంఘ కార్యదర్శి (౧౦౭౫ మలకపేట) పేర ఆషాఢ బ॥౧౦ లోగ పంపి తమ మతాభిమానమును, శ్రద్ధను, జూపెదరని గాక! శ్రీమాన్ శ్రీకృష్ణదాసు గారు సంఘ కార్యములందు జూపిన శ్రద్ధ సంస్తవనీయము.

రాబోవు శుక్రవారమునాడు కార్యనిర్వాహకుల సభ ఈక్రింది విషయములుగా జరుగును

ఆహ్వాన సంఘము

స్వచ్ఛంద సేవకుల నియామకము

ప్రతినిధి సన్మానపు ఏర్పాట్లు

సభాధ్యక్షుల నిర్ణయము

సభాకార్య క్రమము

మున్నగు అవసరమైన విషయము లాలోచింపబడును

నాయీసభ సంస్కరణము

ఈసభయొక్క ద్వితీయ సమావేశమున శుభాశుభ కార్యములయందు మద్య పానాదులను నిషేధించుటను గురించి నిశ్చయించబడి యుండెను. భగవదను గ్రహమువలన అట్టి నిశ్చయమునకు ఫలము వచ్చుచున్నట్లు కనబడుచున్నది. సభజరిగిన తర్వాత ఈసభను మెంబరుగానున్న ఇసామియా బజారు వాస్తవ్యులగు తుక్కుగూడెం అంజయ్య యింటిలో వివాహకార్యము జరిగినది. అందులో మద్యపానము పూర్తిగా నిషేధింప బడి యుండెను. ఉండా ఇజాలో జరుగు కార్యముల యందు మద్య పానముల నేమాత్రముపయోగించమని ప్రతిజ్ఞ చేసిరి. శ్రీ పాపన్నగారి గృహమున వారం పాల జరిగి యుండెను. అందులోకూడ పై ప్రతిజ్ఞ సరిగా పరిపాలింప బడెను. ఇందుకుగాను పైసద్గృహస్థులను నాయీ సభవారు మనః పూర్వకముగా అభినందించుచున్నారు. కృపాళువగు భగవంతుడు వారికిని ఇతరులకును ఈరీతిగనే ముందు జరుగబోవు కార్యములయందు బుద్ధినొసంగుగాక!

అశోకచక్రవర్తి బౌద్ధుడా?

అశోకచక్రవర్తి బౌద్ధమతమును స్వీకరించెనని చరిత్రలయందు వ్రాయబడియున్నది. ఈ విషయము పాలుగు, సింహళ, చీన, టిబెట్టు భాషల బౌద్ధ చరిత్రల యందు వ్రాయబడి యున్నది. అశోకుని మతము కేవలము ఆహింసాయుతమైన ఆధారపడియుండెను. అతడు నమ్మిన విషయములు హిందూమత ధర్మములందే గానబడినవి. మనము నిష్పక్షపాత బుద్ధితో అతని అజ్ఞలను, పద్ధతులను, విమర్శించిన, అతని ధర్మము అన్నిధర్మములతో చేరియున్నట్లు తెలియగలము. అన్నిటికన్న అహింసాధర్మము ముఖ్యము.

బౌద్ధమత పద్ధతులను గాన్పించుటకు అశోకుడు నిర్వాణమునొక్క పేరైనను చెప్పియుండలేదు. ధర్మమువలన కలుగుఫలము ఈలోకమున సౌఖ్యమును పరలోకమున అనంతసంతోషమును, అని చెప్పెను. ఇది బ్రాహ్మణ మతసిద్ధాంతము. ఇతరమతములపై జూపిన సహనము హిందూపద్ధతియే. అతడు కొన్ని ఆజ్ఞలయందు జూపి యుంచిన విధానములు బౌద్ధమతమునకు కంటకములుగానే యుండును.

అశోక చక్రవర్తి ప్రయత్నమువలన బౌద్ధమతము ఖండాంతరములందు వ్యాపించినదని చెప్పుటకు ఏలాటి ఆనాటి రికార్డులు దొరకలేదు. భారతదేశమున నలంద, సారనాథ్, సాంచి, ఎల్లూరు, అజంత, కన్హెరి మొదలగు ఇతర మతములకు కేంద్రములుండెను. కాని భారతదేశము ప్రాప్తియున్నను బౌద్ధమతము స్వీకరించలేదు. ఈజిప్టు, మెకడోనియా, కోరంధు, సైరియా, మొదలగు దేశములవారు అశోక చక్రవర్తి శ్రద్ధవలన బౌద్ధమతము స్వీకరించి యుండినచ్చో చరిత్రలయందు బౌద్ధకాలము నాటి రికార్డులు దొరకవలెను.

ఒకవేళ అశోకుడు బౌద్ధుడని చెప్పకొని యున్నాడు. దీనిని బట్టి బౌద్ధమతమునుపని చెప్పుట పొరపాటు. అశోక చక్రవర్తి హిందూమతము డనుట తథ్యము.

ఉచితము

అష్టులింగంటా పట్నం వెస్లియన్ మిషను ఉపాధ్యాయులగు శ్రీ వేదాంతం సీతా రామానుజాచార్యులుగారిచే రచియింపబడిన శ్రీ శారద రుక్మిణీ కల్యాణమను పొత్తము గోలకొండ, తెనుగు పత్రికలను జేరియున్న చందాదారులకు ముందు జేరబోవు వారికిని తపాల ఖర్చుకై ఒక అణాబిళ్ల నంపినచో కొద్ది ప్రతులే మిక్కిలి యున్నందున ఒక నెలవరకు మాత్రమే ఉచితముగా ఎంపుదుమని గ్రంథకర్తగారు వ్రాయుచున్నారు.

మా. హనుమంతరావు

కార్యదర్శి

జ్యోతిషము.

జాతకఫలములు.

అనుభవముమీద మీకే తెలియగలదు.

యోగ్యతా పత్రము.

యమ్: వ్యాసారావుగారు, నంద్యాల

బ్రహ్మశ్రీ పరిపూర్ణ సిద్ధాంత జ్యోతిష్కులును గురువర ప్రసాదరూపులును అగుపండితశర్మ గారి దివ్యసన్నిధికి వ్యాసారావు శిరసాష్టాంగ నమస్కారములు

మహాశయా! తాము ఈ దీనుని యందనుగ్రహముంచి వ్రాయించి పంపిన జాతకఫలములు అందు గల సంగతులును సరిగ జరుగుచున్నందుకు ఈ యల్పుని సంతోషమునకు మేరలేదు. అగతా నాగతరహస్యము అను దెలియుచేయు తమవంటి మహా పురుషుల దివ్యసందర్శనము గావించి నామనస్సంతోషముదీరి ఎప్పుడు మ చ్చటింతునాయని నామనస్సు తొందరబడుచున్నది. ఇప్పుడు తమ సన్నిధానమునకు ముఖ్యముగా పంపుకొని వది ఏమనగా నేనొక గొప్ప కార్యము చేయబూని యీ దేశము వదలి వెళ్లియున్నాను ఆకార్యమునాకు సఫలమగునా? ఆలోచించి వి, పి గా వ్రాసిపంప గోరుతాను ఇందుకుగాను నేను ఈ కార్యము దలచుకొన్న వేళసరిగ 23—3—1919 తేది ఉదయము 8 గం 50 ని॥ సంఖ్య 6 కనుక తమరు ఆలోచించి వ్రాసి తిరిగి ట పాలోపంపవేడెదను. పూరాజాతకం కూడా వ్రాసి త్వరలో పంపవేడెదము.

23—2—1927 } (Sd.) యమ్. వ్యాసారావు, మర్చెంటు, నంద్యాల.

రుసుముల వివరములు.

1) ఒక సంవత్సరమునకు విదశా ఫలములను జీవితకాలములోవచ్చు ముఖ్యాంశములను ఆయుః పరిమితియు, వ్యాపారాదుల వృద్ధిక్షయములు లాభ నష్టములు వ్రాయుటకు రు	5	0	0
(2) జాతకములేని వారికి సాంఖ్య శాస్త్రప్రకారము ఒక సంవత్సరమునకు జాతకము వ్రాయుటకు	5	0	0
(3) ఒకమహాదశకు అంతరదశా ఫలములుగా వ్రాయుటకు	20	0	0
(4) ఒక మహాదశకు విదశా ఫలములు విపులముగా వ్రాయుటకు	35	0	0
(5) పూరా జాతకమునకు సమయములు అవస్థలు మొదలగునవికట్టి అంతరదశాఫలము వ్రాయుటకు	50	0	0
(6) సంపూర్ణ జాతకమునకు గ్రహస్ఫుటలు షోడశ వర్గులు సమయములు అవస్థలు మొదలగునవి కట్టి విదశా ఫలములు వ్రాయుటకు	225	0	0
(7) సంపూర్ణ జాతకమునకు గ్రహస్ఫుటములు షోడశ వర్గులు సమయములు అవస్థలు మొద లగునవి కట్టి మాస ఫలములు వ్రాయుటకు	500	0	0

సంవత్సరము మాసము దినము జన్మ ఘడియలు పుట్టిన స్థలము తెలియజేయవలెను.
పై ఉదహరించిన పైకం కంపిని రూపాయిలు

పండిత జ్యోతిషి. ఐ. వి. ఆర్ శర్మ.
దైవజ్ఞులు
3272 సుబ్రిడు వీధి, సికింద్రాబాదు.

విడిలు

—

తెనుగు సనాతన ధర్మము వెల. 1-0-0
,, సనాతన ధర్మ పీఠిక ,, 0-1-0
నావలాలు (చిత్రకధలు) ,, 1-0-0

ములుగు వెంకటరమణయ్య,
ఖమ్మంమెట్టు (నిజాం).

క్యాష్ కుబూలియ్యతులు

మంచి నూతన విధముగ స్లేటుగల యాక్ట్ పెద్ద కాగితములపై ముద్రించిన క్యాష్ కుబూలియ్యతులు విక్రయమునకు సిద్ధముగా నున్నవి నూరు ప్రతులకు రు ౩. మాదిరి ప్రతులుకోరువారు అణాతపాల చీటి పంపవలయును.

గోలకొండ ముద్రాక్షరశాల,
త్రూపుబజారు,
హైద్రాబాదు (దక్కన్.)

హైదరాబాదు

బజారు ధరలు.

—

కోడారపు లక్ష్మీనర్సయ్యగారు.
వర్తకులు ఉస్మానుగంజు హైద్రాబాదు.

—

ధరలన్నియు హాలీలు.
పల్లా — ౧౨౦ సేర్ల తూకం
సేరు—౮౦ తులములు

—


(ఆషాఢ బ॥ ౧)	ధరలు.
పెద్దకందిపప్పు	రు॥ ౨౯ ౦ ౦
చిన్నకందిపప్పు క్రొత్తవి	౨౭ ౧౨ ౦
సానకరాంబియ్యము	౨౬—౨౮ వరకు
కొశిపిసోడిబియ్యము	౨౪—౨౯ ,,
యిలాయితి పలుకు చిన్నవి	౨౮ ౭ ౦
చేటుసన్న బియ్యము	౨౭—౨౮ వరకు
గవుడబియ్యము	౨౨—౨౪ ,,
పిసోడిబియ్యము	౪౦—౩౬ ,,
ఆరుకోటుబియ్యము	౨౭—౨౯ ,,
రామసాగరాలు పాతవి	౨౬ ౦ ౦
సన్నమిరిచి	౬౦—౬౦ ౦ ౦
అంకపప్పు	౧౯ ౧౨ ౦
మినుములు	౧౬ ౪ ౦
శనగలు క్రొత్తవి పరదేశి	౧౭౪, ౯ ౦ ౦
అలకలు	౧౫ ౧౦ ౦
యర్రగోధుమలు క్రొత్తవి దేశి	౨౫ ౦ ౦
శరబతిగోధుమలు	౨౪ ౦ ౦
బన్సీగోధుమలు మంచివి	౩౦ ౦ ౦
మక్కాగోధుమలు	౨౩౪—౨౪ ౦ ౦
జలాలియగోధుమలు	౨౪ ౭ ౦
పచ్చజొన్నలు	౧౩ ౦ ౦
ఉల్లిగడ్డ	౭—౭, ౯ వరకు
నువ్వులు తెల్లవి	౩౭ ౦ ౦
పెసలునల్లవి	౨౦ ౦ ౦
గడ్డినువ్వులు	౨౯—౨౯ ౭ ౦
తెల్లవులువలు	౦ ౦ ౦
నల్లవులువలు	౧౪ ౦ ౦
పసుపు	౨౨ ౦ ౦
బెల్లము క్రొత్తవి	౨౭ ౦ ౦
కందులు క్రొత్తవి	౨౨—౨౩ ,,
అలుసందలు	౨౪ ౦ ౦
చింతపండు క్రొత్తవి	౧౭—౨౦ ,,
కుసుమలు	౧౯ ౪ ౬
మెంతులు శే ౧౬	౩ ౭ ౦
ఆమిదం శే ౧౨	౫ ౭ ౦
ధనియాలు శే ౧౬	౧౦ ౦ ౦
మంచినూనె శే ౧౨	౯—౧౨, ౭ ౪
ఎల్లిగడ్డ శే ౧౨	౪ ౪ ౦
నెయ్యి నం ౧ శేరం	౬౫ ౦ ౦
నెయ్యి నం ౨ శేరం	౪౦ ౦ ౦
అల్లం శే ౧౨	౪ ౦ ౬
వెండి తు ౧౦౦	౩౦ ౦ ౦
బంగారం తులమ్ కి	౨౬ ౦ ౦
సావరిను కంపెని	౧౯ ౧౨ ౬
నోటు	౧౬ ౧౧ ౬
పౌండి	౧౬ ౧౧ ౦

ప్రభుత్వావసరములు పూర్తి జేయును.

ప్రపంచము నందన్ని సంస్థలును డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లను వపయోగించును. జమైకాలోని కింగ్స్టనునందును, బొంబాయినందున, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును, తపాల శాఖ వారును ఆస్ట్రేలియా యందలి ఇతర ప్రభుత్వ శాఖలును, ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువయే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారియని మీకే తేటపడును. అందటను ఇతర రకముల బండ్లకన్న డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవియును, తక్కువ వ్యయముతోనే నడియును, వెల చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలుసుకొనువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.



Meets Government Specifications

Hundreds of public institutions throughout the world employ Dodge Brothers Commercial Cars. The Post Offices at Kingston, Jamaica; at Bombay, India, at Capetown, South Africa, and several government departments in Australia—to mention only a few.

Deep, heavy channel frames, reinforced all-vanadium springs, ample body dimensions, the prodigal use of fine alloy steels and drop forgings—all tell a story of exceptional efficiency. All tell why Dodge Brothers Commercial Cars render better and more economical service than most light trucks of much larger *rated* capacity.

Dodge Brothers Screen Commercial Car . . .
Dodge Brothers Touring Car . . . . .
Graham Brothers 1-Ton Chassis . . . .
Graham Brothers 1½-Ton Chassis . . . .
Delivered

బొంబాయి సైకలు ఏజెన్సీ అండు మోటారు లిమిటెడ్.

౫౨, ౫౩, జేమ్సుస్ట్రీటు,
సికింద్రాబాదు (దక్కన్)

DODGE. BROTHERS COMMERCIAL CARS

REG. No N. 45. REG. No M. 2185

గోలకొండ పత్రిక
గౌలిగూడ హైదరాబాదు, దక్కన్
సంవత్సరము చందా రు. ౦
అర్ధ సంవత్సరము „ „ ౧-౨-౦
విడి పత్రిక ౦-

STAMP

Printed and Published by S. Pratapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad, Dn.